కథానిక:

స్వగతం

రచన: "నారీర్"

స్త్రీ చిన్నమాట...నాలుగుగోడల విశ్వంలో ఒక విప్లవం తెచ్చింది. తను అనుకోలేదు, కలలో కూడా...ఇలా జరుగుతుందని...కానీ, అది జరగనే జరిగింది. అమృతపాత్ర పగలనే పగిలింది. అందులోని మధురరసం నేలలో యింకిపోయింది. ఆశకలాలు శూన్యంగా చూచినయి. నేల ఒక సిట్టూర్పు విడచినట్లు తోచింది. ఒక విషాదగీతికను చదివి...అనంతంలో కలసిపోతుందేమో.. భయంకూడా వేస్తుంది. ఆ మధుర సన్నివేశాలు జ్ఞాపకంవచ్చేకొలది...ఆ చిన్న సన్నివేశం కాలగర్భంలో కరగిపోయేలాగుంది. కానీ, ఆ ద్వేషానికి పట్టపగ్గాలులేవు...ప్రచండ యానం చేస్తూంది. ఆ ఘర్షణ ఎంత చక్కగా అమరింది!...బాధ, సంతృప్తి అనూనంగా పెనవేసుకున్నవి. కానీ సవతి తల్లి బిడ్డలు మిళితమవలేకపోయినై. దానికే ఇంత బాధతో కూడిన తృప్తి!

"దీని కంతటికి పెద్ద కారణమేమైనా వుందా?"

"ఏమి లేదంటూ," తడబడినవి, పెదవులు... కాని హృదయం హోరుమన్నది.

"ఉన్నది......ఉన్నది."

"ఛా, నైచ్యానికి పాలుపడుతున్నావ్... నిందితుడుకాని, నిందితురాలుకాని తన్ను సంరక్షించుకోలేని అదనుచూసి... వెనుకపోటు పొడుస్తున్నావ్. నీ పురుషత్వాన్నే స్థాయిగా తీసుకుని, ఆ పునాదులమీదనే నీ ఆరోపణలు చేస్తున్నావ్...కానీ...ఒకసారైనా ఆలోచించావా, అవి ఎంత సంకుచితాలో?"

"మరి, నేను అంత ఆలోచించలేదనేనా... నీ సందేహము? నేను ప్రాణానికి ప్రాణంగా చూస్తున్న వ్యక్తిపై సంకుచిత ఆరోపణలు చేస్తున్నాననేనా? ఎంతగా నిందలు మోపుతున్నావు?"

"అదికాదు...ఆ వ్యక్తితో నీ సన్నిహితత్వాన్నీ...మీయిరువురి ప్రేమనీ, నేను సంశయించను లే...కానీ, నీ పురుషాహంకారాన్ని అలా ప్రక్కకు నెట్టావా యీ సందర్భంలో?"

"ఏమో, నీవు చెప్పేది నాకేమి తెలియడం లేదు"

తను నడుస్తున్నాడు... తెలిసిన త్రోవే. దారికై ఆవే పోతున్నై. పాదాలు, గుంపును తప్పుకుంటుందా కుర్సీ శరీరం. ఆ దిగుడులో ఊతగా పట్టుకున్నాడు. తను ఆ యినుపకమ్మిని. అక్కడ మెట్టు పగిలింది...ఆ బ్రిడ్జిది. కాలు గుంటలో పడింది, పరధ్యానంలో బెణికినట్లుంది కూడా.

పద్మతో తనకు పెళ్ళయినతర్వాత రైలులో వచ్చిన మొదటిరోజు...కబుర్లుచెపుతూ...కళ్ళతో త్రాగుతూ నడుస్తుంది..."అమ్మోయ్"... ఒక చిన్న కేకవేసింది వాడుకలేనిచెప్పుల్లో వణికిపోయింది...తనమీద వ్రాలిపోయింది. ఆ పగిలిన మెట్టుమీద పడింది కాబోలు నిలుపులేని పాదం. కాలు బెణికింది కాబోలు...ప్రక్కన పోతూన్న ప్రయాణీకులంతా తనకేసి చూశారు. ఈర్ష్యగా...అలానే తన ప్రాపుతో క్రిందకు దిగినది...నును సిగ్గుతో. "వెయిటింగు రూము"లోకి దారితీశాడు తను. బెణికిన పాదం పట్టుకొని, పరిచేయబోయాడు తను. నమ్రత, భయం ...ఆదుర్దాలతో గబుక్కున పాదాన్ని లాగేసుకుంటూ, లేచి నిలబడినది. "బాగైంది," అంటూ తన్నుతాను పొసగించుకుని లేచినది.

తన్నుచూసి, చిరునవ్వు మొగం పెట్టాడు, ఆ పేపరు కుర్రాడు. ఎందుకలా నవ్వుతాడు.

అలాగే కుంటుతూ నడుస్తూంది పద్మ. "ఎక్స్‌ప్రెస్" పేపరు అడ్డుపెట్టాడు. ఆ కుర్రాడు, ప్రయాణానికి "హిందూ"లో సినిమాలపేజి ముందుకు త్రోశాడు...ఖాతాదారుడి, రుచి తెలిసిన బట్లరులాగు, తను వార్తల్లో మునిగి పోయాడు కాబోలు. చిన్నగా దగ్గింది తాను న్నానంటూ...తన ఆలస్యం ఎడ వినుగెత్తినట్లుంది, పద్మకు. విభ్రాంతుడై ఒక అడుగు వెనక్కి వేశాడు...ఆ పేపరు కుర్రాడు. తెలుసుకున్నాడల్లేవుంది. యిప్పుడు తానొక్కడే కాదని. ఇన్నివాళ్ళ పరిచయాన్ని విస్మరిస్తూ...ఎంతగా పెనవేసుకుంటుందీ, వివాహబంధము...సొంత ఆస్తిని చూసుకున్నట్లే!

చేతిలో బ్రష్, బూట్‌పాలిష్ డబ్బా, తన బూట్లు దుమ్ముతో నిండివున్నాయి అంటున్నాయి అతనికళ్ళు.

అతని కళ్ళలోని నీలిమ...తన బూట్లు! తన ముఖంకేసి చూసి, పద్మ నవ్వింది. ఆ రోజు పద్మ కుంటడం చూసి పాలిష్ అబ్బాయి నవ్వాడు. తక్షణమే న్యూనతతో తలవంచుకుని, ముందుకు కదలింది, పద్మ.

"హల్లో" అంది ఎన్‌క్వయిరీ, టెలిఫోను ఆపరేటరు.

"ఇప్పుడే వచ్చినారల్లేవుందే," అని సంబోధించింది, తన పరిచయాన్ని తెలియజేస్తూ. ఆ నాడుకూడా. పద్మకేసి, ఎగాదిగా చూసింది, అప్పుడు. తనలాగే గుడ్లు అప్పజెప్పి నిలుచున్నాడు. పద్మచేతిపట్టు తన వ్రేళ్ళమీద చల్లగా ఘనీభవించింది.

హృదయం చల్లబడింది, ఆ చల్లటి యినుపకమ్మి తగిలాక. శీతల తుషారాలు తగిలినప్పుడులా...వివేచనాశక్తి, సహనంతో ముందుకు జరిగింది. కారణం కనుగోవలెనని మందడుగు.

ఎప్పుడూ తాము ఎగతాళిగా అనుకున్న మాటే...ఈ రోజు యిలా వికటించింది! తనే ఎంతో సానుభూతి చూపేవాడు, ఆ యిల్లాలి సహనానికి, తను నిందించేవాడుకూడా, అతనిని ...కానీ ఈ రోజున పద్మ అంటే...తనకెందుకింత కోపం వచ్చింది?

ఛా, తనుఎందుకింత అవ్యక్తంగా ప్రవర్తించాడు?...ఏదో పొరుగింటివాళ్ళ మాటకోసం, ఎందుకలా తన ప్రాణంలా చూసుకుంటున్న పద్మమీద కోప్పడ్డాడు? నా నాదు రాక్షసలాడాడు! చిరాకుగా డ్యూటీ మీదకి వచ్చాడు.

మొదటినుండి తుదివరకు ఇదే తంతు...ఎంతటి అసంతృప్తి. చూడు ఆ తల్లి ఎలా గుచ్చుతుందో, ఆ కుర్రడికేసి, చెల్లెల్ని అలా మొరటుగా నెట్టేడకేనా?

తను చిన్నప్పుడు చెల్లెల్ని ఒకపరి కొట్టాడు. తప్పుచేసిందని. అది ఏడుస్తూ అమ్మ దగ్గరకు వెళ్ళి చెప్పింది. అమ్మ, సంగతేమిటి? అని విచారించనయినా విచారించక...తన్ను చావమోదింది. "చెల్లెల్ని కొట్టావా?" అంటూ ఏం? ఎందుకు కొట్టకూడదు, తప్పుజేస్తే?... తన్ను తప్పుచేయండే చావమోదుతున్నప్పుడు... అమ్మను మరి...

ఆ అబ్బాయి తనకేసి బిక్కగా చూచాడు. చెల్లెలిమీద ఈర్ష్య తన చెవిలో గుసగుసలాడింది. ఎంతగా బాధపడిందో...ఆ చిన్నగుండె. పాపం! తన సానుభూతిని కనుగొన్నాడులావుంది, తనకేసి వచ్చాడు ఆ కుర్రాడు. అప్రయత్నంగా, ఆ పాలబుగ్గల్ని కితకితలు పెట్టునై, తన వ్రేళ్లు! తాను చిన్నప్పుడు ఇలాంటి సన్నివేశంలో పడిన బాధ వేయిము ఖాలుగా కనుపించింది, ఆ చిన్ని ముఖంలో, తిన్నప్పుడు అనునయించే వాళ్లు కూడాలేరు! తానిప్పుడు అనునయించగల్గుతున్నాడు...!...ఏమిటీ, పిచ్చ తలపులు!

"డ్యూటీ"కి వేళైంది. త్వరగా వెళ్ళాలి. ఆలస్యమైతే పెద్ద డాక్టరు కోప్పడుతాడు. ఎనిమిదైందిలాగుంది, బళ్ళోకి వెళ్తున్నారు విద్యార్థులంతా.

అలాగే వెళ్ళేవాడు తనూ బడికి. రోడ్డుమీద...ఆ వేపనుంచి...ఈ వేపుకు తూలుతూ! ఎన్నిసార్లు జట్కావాలాలు, కారు డ్రైవర్లు విసుగుపడేవాళ్ళో...ఏమేమో తిట్టేవాళ్లుకూడా ...తనకేసి పిచ్చివాడికి మల్లేచూచి నవ్వుకునే వాళ్లు, తోటికుర్రాళ్ళు!...పళ్లుయికిలించేవాళ్లు, ఆ అమ్మాయిలు తెలివి తక్కువ దద్దమ్మని చూసినట్టు...కాలుతున్న సిగరెట్టుపీక త్రొక్కి చిందులు వేసినప్పుడల్లా!...పిచ్చివాళ్ళకేం తెలుసు. స్కూలుకు ఆలస్యమవడం, బెంచి ఎక్కడం తన కెంత అలవాటైందో, తన్ను చూసి కిచకిచలాడడం కూడా అంత పరిపాటై పోయింది, ఆ విద్యార్థినులకు.

తను చక్కగా వ్రాశాడు పరీక్షల్లో. మొదటి మార్కు వస్తుందని కలలుకన్నాడు కూడా... కానీ పేపర్లు యిచ్చిన రోజు తెలిసింది. మొదటి మార్కు ఒక అమ్మాయికి వచ్చిందని, తను చూశాడు కూడా ఆ పేపరుని తనదానికంటె ఏం బాగుందని?...తను అడిగాడు మాష్టర్ని, ఏంలేదు, కానీ...అర్థోక్తిలోనే నిలచిపోయాడు, మాష్టరు. విద్యార్థిని అనేనా?

స్త్రీలు...ఎందుకీ అనర్హమైన, అధిక్యత యివ్వడం. స్వశక్తిమీద తెలివితో సంపాదించుకున్న స్థానాలకుగానీ విలువ, మగువలు...తమల్ని ప్రోత్సహించాలి. అని స్థానాల్ని అర్హతల్ని దోపిడిచేస్తా రెందుకో.

ఎందుకలా, అనూయగా వెకిలిగా చూస్తారు. ఆ చదువుకుంటున్న అబ్బాయికేసి వారికేసి చూడలేదనేనా?

తను వీలున్నప్పుడల్లా రీసెస్‌లోకూడా ఒక నిముసం వృథాచేసేవాడుకాదు. ఓనాడు, ప్రొఫెసరులేక ఒక గంట వ్యవధి దొరకింది. తాపీగా ఫౌంటెన్‌దగ్గర కూర్చొని, షెర్లాక్‌హోమ్స్ తిరగవేస్తున్నాడు తను. కాలేజిగంట తన్ను మేల్కొలిపింది. తమ హాలు వేపునడిచాడు, తను పుస్తకాలు సరుకుంటూ. ఏమిటో వెధవ గోల, మనకెందుకులే, అని విసవిస నడుస్తున్నాడు తను. వస్తున్న నవ్వును అణచిపెట్టుకుంటూ, తనకేసి చూస్తున్నాడు ప్యూను. "బట్టీ" "బట్టీ", ఆ హాలులో ప్రతిధ్వనించింది. విద్యార్థిని వెనుకనుండి విసవిస నడచి వచ్చింది. "పాపం" తన వీపుమీద చేయివేసింది. తను ఉలిక్కిపడ్డాడు. తన తలపులు వెనక్కి వెళ్లినై. తనెవ్వరికైనా హానిచేసానా? అని తర్కించుకోడానికి. "ఏమిచేయలే" హామీ యిచ్చింది. మనస్సు, ధైర్యంగా తలెత్తి చూచాడు తను. కిబహూపంలోవున్న "బట్టీ", చక్కని అంగసౌష్ఠవంతో, తన ముఖంలోకి నవ్వింది. "బట్టీ" వల్లించుకున్నాడు తను; గొల్లుమనై ఆకాకలీ కంఠాలు తను తలవంచుని వచ్చాడు.

తలవంచుకునేరావాలి, మరి. ఆ గేటుకాపలావాడి నిర్లక్ష్యాన్ని చూసాఁటూ... ఎలా తలెత్తుక రావడం. వాడి కంటికి వైద్యాలయాధికార్ల డాక్టర్లు నలుసుల్లాగా కనపట్టారేమో? పెద్ద డాక్టరుగారువస్తున్నా, అంతే కానీ, ఓవర్సు వస్తుందంటే, అంత హడావుడి పడతాడెందుకు? ఏవో దుష్టశక్తులు పనిచేస్తునై, వీటి వెనకాల.

ఆ సన్నివేశాన్ని, తలచుకుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. తలవంచుకునే వెళ్తున్నాడు, తను ఆ గేటు గుండా, ఏవో గాలిమేడలు కట్టుకుంటూ; "సార్" అనే సంబోధన తన పాదాల్ని బంధించింది. ముందు, వెనుక పరకాయించాడు, తను. చూపుమేర దూరంలో ఎవరూలేరు. మరి నాలుగడుగులు వేశాడు తను ముందుకి. మరలా, అదే సంబోధన. వెనుదిరిగి చూచాడు తను. "మిమ్మల్నే, సార్" అందుకున్నాడు, ఆ నిర్లక్ష్యపు వెధవ. మరలా మెదలకుండి పోయాడు. శ్రీవారి దగ్గరకు రావాలని కోరుతున్నారేమో గేటు దొరగారు. "మీ కోసం, ఎవరో కాచుకకూర్చున్నారండి." వెధవలయ్యారులే, అందామనిపించింది. వెధవ, లేవనైనాలే పీకనులమేస్తామనిపించింది. "ఒరేయ్, రామూ డాక్టరుగారుకోసం, ఎవరో వచ్చివున్నారని చెప్పావురో." విసవిస నడచి వచ్చింది. ఆ నర్సు, "చిత్తం, చెప్పానమ్మా" అంటూ లేచినిలబడ్డాడు. ఆ పీనుగ. నర్సుకున్నంత గౌరవం, డాక్టరుకు కూడాలేదు. సమిదల్లో వేసి కాల్చినట్లయింది హృదయం.

స్పిరిటు దీపంలో కాలుస్తుంది, యింజక్షను సూదిని, లీలావతి ప్రక్కనచేరి చూస్తున్నారు. ఆ విద్యార్థులంతా. "గుడ్‌మార్నింగ్, రావుజీ" ఆమె తన్ను సంబోధించింది. అప్పుడే తెలుసుకోగల్గారు, వాళ్లంతా, చిరుచెమ్మటపోసి ఆమె ముఖం కళకళలాడుతుంది.

ఆ కళకళలాడేముఖమే, తన్నొక పరిహసించింది. చర్మ పరీక్షలో అరితేరాడు తను. ఆ వైద్యాలయంలో. మెట్టుమీదినుండి, మెట్టుమీదికి మల్లే, ఎక్కాడు తను ప్రముఖ నిర్వాహకులలోకి. తనతోకూడానే వచ్చింది. సహాయ నిర్వాహకగా, లీలావతి. తన కెన్నోమార్లు అమూల్యమైన సహాయం చేసింది. తానెంతో పైకి తీసుకువచ్చాడు కూడా, ఆవిడని. తనో చెల్లెలి మాదిరి చూచేవాడు లీలావతిని ప్రపంచం ఎన్నుకున్నా. అలా వస్తున్న వాత్సల్యము ఒకపరి కుంటుపడింది.

ఆ రోజు ఒక పర్వదినంలాంటిది. ప్రభుత్వం కొంతమందికి ఆయా విశేషాలలో, ఆ దేశపు శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ఇతోధిక శాస్త్ర శిక్షణ యివ్వాలని నిర్ణయించింది. చర్మ పరీక్షలో అరితేరినవాడిని ఒకరిని పంపవలసిన అవసరం. రాష్ట్రవైద్యాలయానికే వచ్చింది. తన సహచరులంతా, ఎంతో అభినందించారు, తన సామేనని, ఆ అవకాశం. నిజానికి తనకంటె మిన్నలెవరూకూడాలేదు. తను, ఆ సదవకాశాన్ని జారవిడువదలచుకోనూలేదు. వైద్యాలయాధికారికూడా తన్నే సమర్థుడిక్రింద తెలియవ్రాశాడు. ఆ తలంపుతోనే, తాను బిచాణా కట్టి సిద్ధంగా కూర్చున్నాడు. కానీ...ఆ శాకీ దురాశే వచ్చింది. స్త్రీ విద్యను ప్రోత్సహించే వుద్దేశంతో, లీలావతి ఎన్నుకోబడిందని. ఆశీస్సులు అందుకోవచ్చేలాగు, అందిస్తూనే, ఆమె మెత్తనికరాలు విషసర్పంలాగు పెనవేసుకున్నై, స్పిరిటు దీపం మంట వెలవెల పోయింది.

నిప్పు కణిక మాదిరి, ఎర్రబడింది, అనూయ ఆమె తన పనిమీద వెళ్లిపోయింది. నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ముందుకుపోతున్నై తన పాదాలు. మంచియైన ఫినైల్‌వాసన ముక్కులు పగులకొట్టుంది. హడావుడిగా పరుగెత్తాడు ప్యూను, తనకేసి.

అలాగే పరుగెత్తాడు, అతను ఆ రాత్రి. తను డ్యూటీలో వున్నాడు. తన వార్డులో ఒక రోగి విపరీతమైన బాధపడుతున్నాడు. భయంకరమైన మంటలట, వళంతా, చస్తున్నానని తలమోదుకున్నాడు. నివారణానికి ఓయింజక్షను యివ్వడానికి తయారయ్యాడు, తను. ప్రక్కనే వార్డులో గొల్లుమన్నారు. అప్పుడే వచ్చాడు, అతను. తన భార్య చనిపోబోతుందని, తను రక్షించాలని కాళ్లా వ్రేళ్లా పడ్డాడు. తన రోగిని చూసి, తర్వాత వస్తానని సముదాయించాడు అతనిని. "అయ్యో స్త్రీ అండీ" ప్రక్కన అందుకున్నారు, ఎవరో. తన వళ్లు మండింది. కాని అతన్నిచూసి జాలిపడ్డాడు తను, ఎలానైతేనేం, తను ఆమెకు చికిత్సచేసి తన వార్డుకు పరుగెత్తాడు కానీ...అప్పటికే అంతా అయిపోయింది. తనరోగి, ఆ మంటల నుండి, ఈ ఐహిక సంబంధాలనుండి విముక్తుడయ్యాడు. తనెంతగానో బాధపడ్డాడు. తను చికిత్సచేసిన స్త్రీ యెడల అనూయ పడ్డాడు కూడాను. తాను ఆ విణ్ని చూడకపోతే, తన రోగే బ్రతికేవాడేమోనని. దేనికైనా పిలుపు రావాలి. సముదాయించుకున్నాడు తను.

"మిమ్మల్ని ఫోనులో పిలుస్తున్నారండి," తెలియ చెప్పాడు ప్యూను.

"పద్మ భావిలో దూకింది" ఆ యినుప గొట్టంలో వినపడింది. తను, అలాగే కదిలాడు. అక్కడనుండి...అంతే మరి.

నారసింహ లేహ్యము

బంగారు చేర్పబడినది. మేహము, నిశ్శక్తి, విష్ణుత్తువ, శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని. పెరిదేపి—నెల్లూరు జిల్లా

బ్రాంచి: 7 సీను మొదలి వీధి, మద్రాసు.

కాశ్మీర్

అన్నిదగ్గులకు అమోఘమైనది

గిరిజా & కో; రాజమండ్రి